నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సింగరేణి ఐటీకి అవార్డు**

సింగరేణి సంస్థ ఐటీ విభాగానికి జాతీయ అవార్డు లభించింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జూన్ 16న జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ కేటగిరీలో సింగరేణికి ప్రదానం చేశారు. ఉద్యోగుల సమాచారం, సేవలకు ఇన్నోవేషన్ టెక్నాలజీ (ఐటీ)ని విస్తృతంగా వినియోగిస్తున్నందుకు ఈ అవార్డు దక్కింది.

nipuna
Every Wednesday Free Supplement
28 ఆగస్టు 2024
పేజీలు 8

# తెలంగాణలో రోడ్ల సాంద్రత ఎక్కువగా ఉన్న జిల్లాలు ఏవి?

**తెలంగాణ ఆర్థిక సర్వే-2024**
**గత వారం తరువాయి..**

- తెలంగాణ రాష్ట్రంలో 2022-23లో పారిశ్రామిక రంగంలో ఉపాధి పొందే వారు 25.3 శాతం
- ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 నుంచి 2023-24లో తెలంగాణ ద్వితీయ రంగం వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది.
- 2023-24 సంవత్సరం మొత్తం స్థూల విలువ జోడింపు (జీఎస్‌వీఏ) ప్రస్తుత ధరల వద్ద పారిశ్రామిక రంగం వాటా రూ. 2,48,505 కోట్లుగా నమోదు కాగా, 2022-23లో రూ. 2,25,663 కోట్లు నమోదయ్యింది.
- 2023-24లో జీఎస్‌వీఏలో ద్వితీయ రంగం వాటా 18.54 శాతంగా నమోదయ్యింది.

**2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం పారిశ్రామిక జీఎస్‌వీఏలో ఉపరంగాల వాటా**

1) తయారీ రంగం- రూ. 1,28,076 కోట్లు (51.5 శాతం)
2) నిర్మాణ రంగం- రూ. 66,755 కోట్లు (26.9 శాతం)
3) గనులు, తవ్వకాలు- రూ. 29,154 కోట్లు (12.33 శాతం)
4) విద్యుత్- రూ. 24,520 కోట్లు (9.9 శాతం)

**2023-24 పారిశ్రామిక రంగంలో ఉప రంగాల వారీగా వృద్ధి రేటు**

1) గనులు- 10.5 శాతం
2) తయారీ రంగం- 9.6 శాతం
3) విద్యుత్, గ్యాస్- 10.3 శాతం
4) నిర్మాణ రంగం- 10.9 శాతం

**ఎగుమతులు**

- తెలంగాణ రాష్ట్రం 2022-23లో రూ. 3,33,042 కోట్ల విలువైన వస్తు సేవలను ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేశారు. దీనిలో అధిక భాగం సేవల రంగం నుంచి 72.45 శాతం, వస్తువుల నుంచి 27.55 శాతం ఎగుమతి చేశారు.
- 2023-24 సంవత్సరం వస్తువుల ఎగుమతి ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రూ. 1,16,182 కోట్లు లభించాయి.

**2023-24లో తెలంగాణ నుంచి అధికంగా ఎగుమతి అయిన 5 వస్తువులు**

1) ఫార్మాస్యూటికల్స్- రూ. 36,893 కోట్లు (32 శాతం)
2) ఆర్గానిక్ కెమికల్స్- రూ. 23,257 కోట్లు (20 శాతం)
3) విమానం, అంతరిక్ష నౌక భాగాలు- రూ. 15,907 కోట్లు (14 శాతం)
4) ఎలక్ట్రికల్ మెషినరీ- రూ.7,375 కోట్లు (6 శాతం)
5) అణు రియాక్టర్, బాయిలర్లు, యాంత్రిక ఉపకరణాలు- రూ.4,740 కోట్లు (4 శాతం)

- 2023-24లో తెలంగాణ నుంచి అత్యధికంగా ఎగుమతులు పొందుతున్న మొదటి 10 దేశాలు

| దేశం | వస్తు ఎగుమతుల్లో వాటా |
|---|---|
| 1) అమెరికా | 28.16 శాతం |
| 2) యూఏఈ | 6.90 శాతం |
| 3) చైనా | 5.20 శాతం |
| 4) సౌదీ అరేబియా | 4.02 శాతం |
| 5) కువైట్ | 3.71 శాతం |
| 6) యూకే | 3.10 శాతం |
| 7) జర్మనీ | 2.10 శాతం |
| 8) రష్యా | 1.88 శాతం |
| 9) బంగ్లాదేశ్ | 1.72 శాతం |
| 10) కెనడా | 1.54 శాతం |



**తెలంగాణ నుంచి జరిగే వస్తువుల ఎగుమతుల్లో మొదటి 5 స్థానాల్లో గల జిల్లాలు (2023-24)**

| | |
|---|---|
| 1) రంగారెడ్డి | రూ. 34,249 కోట్లు (29 శాతం) |
| 2) మేడ్చల్ మల్కాజిగిరి | రూ. 25,444 కోట్లు (22 శాతం) |
| 3) సంగారెడ్డి | రూ. 21,939 కోట్లు (19 శాతం) |
| 4) హైదరాబాద్ | రూ. 19,435 కోట్లు (17 శాతం) |
| 5) నల్లగొండ | రూ. 2,961 కోట్లు (3 శాతం) |

**టీజీ ఐపాస్ (తెలంగాణ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం)**

- టీజీ ఐపాస్ ద్వారా 2023-24లో 2,677 యూనిట్లకు ఆమోదం లభించింది. దీని ద్వారా రూ. 28,126 కోట్ల పెట్టుబడి, 84,929 మందికి ఉపాధి అవకాశాలకు ఆమోదం లభించింది.
- టీ ఐడియా (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం)
- 2023-24లో రూ.345.98 కోట్లకు 2239 క్లెయిమ్‌లు మంజూరయ్యాయి.
- టీ ప్రైడ్ (తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్)
- 2023-24లో 2211 ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు రూ. 121.72 కోట్లు, 4860 ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ. 13.43 కోట్లు మంజూరయ్యాయి.
- ఎంఎస్ఎంఈఎస్ (మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెక్టార్- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం)
- ఉద్యమ్ పోర్టల్‌లో 2020-21, 2023-24 మధ్య తెలంగాణ మొత్తం నమోదిత ఎంఎస్ఎంఈ యూనిట్ల సంఖ్య 9,21,883. దీనిలో 1,90,669 యూనిట్ల తయారీ రంగంలో ఉండగా, 7,31,214 యూనిట్లు సేవా రంగంలో నమోదయ్యాయి.
- మొత్తం యూనిట్లలో సూక్ష్మ సంస్థలు 8,92,147, చిన్న సంస్థలు 26,708, మధ్యతరహా సంస్థలు 3028 యూనిట్లు నమోదయ్యాయి.

**సేవ రంగం**

- 2023-24లో ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్ర విలువల జోడింపు (జీఎస్‌వీఏ)లో 65.70 శాతం (రూ. 8,80,569 కోట్లు) వాటాతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవా రంగం ప్రముఖ పాత్ర కలిగి ఉంది.

**ఉప రంగాల సహకారం**

- తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌వీఏలో ఉప రంగాల వాటా

| ఉపరంగం | 2022-23 | 2023-24 |
|---|---|---|
| ఎ) వర్తకం, మరమ్మతులు, హోటళ్లు, రెస్టారెంట్లు | 27.6 శాతం | 29 శాతం |
| బి) రవాణా, స్టోరేజీ, కమ్యూనికేషన్, ప్రసాదర సంబంధిత సేవలు | 11.6 శాతం | 11.6 శాతం |
| సి) ఫైనాన్షియల్ సేవలు | 7.9 శాతం | 7.6 శాతం |
| డి) రియల్ ఎస్టేట్, నివాస గృహాలు, యాజమాన్యం, ప్రొఫెషనల్ సేవలు | 36.8 శాతం | 35.6 శాతం |
| ఇ) ప్రభుత్వ పాలన | 4.5 శాతం | 4.5 శాతం |
| ఎఫ్) ఇతర సేవలు | 11.7 శాతం | 11.7 శాతం |

**సేవా రంగంలో ఉపాధి**

- జనవరి-మార్చి 2024కు సంబంధించిన పీఎల్ఎఫ్ఎస్ (పీరియడిక్ లేబర్ ఫోర్స్ సర్వే) త్రైమాసిక బులిటెన్ ప్రకారం దేశంలో పట్టణ ప్రాంతాల్లో సేవా రంగంపై ఆధార పడి ఉపాధి పొందుతున్న వారు 62.2 శాతం ఉండగా తెలంగాణ రాష్ట్రంలో 66.6 శాతంగా ఉంది. జాతీయ స్థాయి కంటే ఎక్కువగా ఉంది.
- దేశంలో పట్టణ ప్రాంతంలో సేవ రంగంలో పురుషులు 61.7 శాతం, మహిళలు 63.4 శాతం ఆధారపడి ఉపాధి పొందుతున్నారు.
- తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతంలో సేవ రంగంలో పురుషులు 67.63 శాతం, మహిళలు 63.9 శాతం ఉపాధి పొందుతున్నారు.

**ఐటీ రంగం**

- 2022-23లో రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ రూ. 2,41,275 కోట్లు. తెలంగాణ ఐటీ ఎగుమతులు 31.44 శాతం వృద్ధి ఉండగా, ఇది జాతీయ సగటు కంటే 9.36 శాతం ఎక్కువగా ఉంది.
- 2021-22లో రాష్ట్ర ఐటీ రంగంలో ఉపాధి పొందే వారు 7,78,121 ఉండగా, 2022-23 నాటికి 9,05,715గా నమోదయ్యింది.

**2022-23, 2023-24 మధ్య ప్రస్తుత ధరల వద్ద సేవా రంగ వృద్ధి రేటు**

| | 2022-23 | 2023-24 | వృద్ధి రేటు |
|---|---|---|---|
| తెలంగాణ | రూ. 7,68,384 కోట్లు | రూ. 8,80,569 కోట్లు | 14.6 శాతం |
| భారతదేశం | రూ. 1,33,60,808 కోట్లు | రూ. 1,46,35,339 కోట్లు | 9.5 శాతం |

**రవాణా**

- రాష్ట్రంలో 3 రవాణా మార్గాలు ఉన్నాయి. 1) రోడ్లు, 2) రైల్వేలు, 3) వాయు మార్గాలు

**2023-24లో రోడ్ నెట్‌వర్క్**

- రాష్ట్రంలో రోడ్డు రహదారుల పొడవు- 1,10,756 కి.మీ.

| రోడ్డు రకం | పొడవు | శాతం |
|---|---|---|
| 1) పీఆర్ఈడీ రోడ్స్ (పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ (రూరల్ రోడ్స్) | 68,539 కి.మీ | 61.88 శాతం |
| 2) ఆర్ అండ్ బీ (రోడ్స్ అండ్ బిల్డింగ్ రోడ్స్) | 28,707 కి.మీ. | 25.92 శాతం |
| 3) జీహెచ్ఎంసీ రోడ్స్ | 9013 కి.మీ. | 8.14 శాతం |
| 4) జాతీయ రహదారులు | 4497 కి.మీ. | 4.06 శాతం |

**రోడ్ల సాంద్రత:** ప్రతి 100 చ.కి.మీ.కు ఎంత దూరం రోడ్లు ఉన్నాయో తెలియజేసేది రోడ్ల సాంద్రత.

- 2023-24 సర్వే ప్రకారం తెలంగాణ రోడ్ల సాంద్రత- 99.8 కి.మీ.

**రోడ్ల సాంద్రత ఎక్కువగా ఉన్న జిల్లాలు**

| జిల్లా | సాంద్రత |
|---|---|
| 1) హైదరాబాద్ | 1332.7 కి.మీ. |
| 2) మేడ్చల్-మల్కాజిగిరి | 385.4 కి.మీ. |
| 3) రంగారెడ్డి | 158.1 కి.మీ. |

**రోడ్ల సాంద్రత తక్కువగా ఉన్న జిల్లాలు**

| | |
|---|---|
| 1) ములుగు | 41.3 కి.మీ. |
| 2) భద్రాద్రి కొత్తగూడెం | 61. కి.మీ. |
| 3) నాగర్‌కర్నూలు | 64.6 కి.మీ. |

**టీజీఎస్ఆర్టీసీ**

- 2024, మార్చి నాటికి టీజీఎస్ఆర్టీసీలో మొత్తం 97 డిపోలు, బస్ స్టేషన్ల సంఖ్య- 364
- మొత్తం బస్సుల సంఖ్య- 9094
- ఉద్యోగుల మొత్తం సంఖ్య- 41,958
- బస్సు ఆక్యుపెన్సీ రేషియో- 91.99 శాతం
- టీజీఎస్ఆర్టీసీ 2024లో రూ. 400 కోట్లతో 1050 కొత్త బస్సులను ప్రవేశ పెట్టాలని యోచిస్తుంది.
- 2023, డిసెంబర్ 30న రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి (పొన్నం ప్రభాకర్) 80 నూతన బస్సులను ప్రారంభించారు. దీనిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు 30, రాజధాని ఏసీ బస్సులు 30, లహరీ నాన్ ఏసీ బస్సులు 20 ఉన్నాయి.
- 2024, ఫిబ్రవరి 10న ముఖ్యమంత్రి 85 నూతన బస్సులను ప్రారంభించారు. దీనిలో 75 ఎక్స్‌ప్రెస్, 10 రాజధాని ఏసీ బస్సులు ఉన్నాయి.
- 2024, మార్చి 12న ముఖ్యమంత్రి జంట నగరాల్లో కాలుష్యం తగ్గించడానికి 25 ఈ-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను హైదరాబాద్‌లో ప్రారంభించారు.
- టీజీఎస్ఆర్టీసీ ద్వారా కొనసాగుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఆర్టీసీలో ఉచిత రవాణా ఉపయోగించుకుంటున్నారు. ఈ పథకాన్ని 2023, డిసెంబర్ 9న ప్రారంభించారు. 2024, జూన్ 30 నాటికి 62.13 కోట్ల మహిళలు ప్రయాణించారు. ఈ పథకం ద్వారా మహిళలు రవాణా చార్జీలు రూ. 2142.83 కోట్లు ఆదా చేశారు.



**హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ (హెచ్ఎంఆర్)**

- తెలంగాణ సోషియో ఎకనామిక్ అవుట్‌లుక్-2024 ప్రకారం హెచ్ఎంఆర్ పొడవు 69 కి.మీ. ఉంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ద్వారా 75 కి.మీ. 5 కారిడార్లలో ఏర్పాటు చేయాలనే రిపోర్టులు తుది దశలో ఉన్నాయి.

**హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం**

- 2023లో గ్లోబల్, లార్జ్ ఎయిర్‌పోర్టుల విభాగంలో, సమయ పాలన విషయంలో హైదరాబాద్ విమానాశ్రయం రెండో స్థానంలో ఉంది.
- హైదరాబాద్ అంతర్జాతీయ ప్రయాణికుల కార్యకలాపాలను 67 దేశీయ, 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు విస్తరించింది.
- హైదరాబాద్ విమానాశ్రయం నుంచి మొత్తం 10 దేశీయ, 20 అంతర్జాతీయ విమాన సర్వీసులు పని చేస్తున్నాయి.

**ప్యాసింజర్ రద్దీ**

| ప్యాసింజర్స్ | 2024, ఏప్రిల్ 23 - మార్చి | 2023, ఏప్రిల్ 22 - మార్చి | పెరుగుదల |
|---|---|---|---|
| 1) దేశీయ | 20.83 మిలియన్లు | 17.58 మిలియన్లు | 18.49 శాతం |
| 2) అంతర్జాతీయ | 4.21 మిలియన్లు | 3.42 మిలియన్లు | 23.10 శాతం |
| మొత్తం | 25.04 మిలియన్లు | 21 మిలియన్లు | 19.24 శాతం |

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

